మా కలం.. మీ వజ్రాయుధం..
APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
తెలుగు దిన పత్రిక
pallesakshi2022@gmail.com
youtub : pallesakshi news
PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA
కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 159 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | మంగళవారం 29-10-2024



విలేకరులు కావలెను
పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...
వి. లింగమూర్తి
ఎడిటర్ , కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223

# ఏపీలో ఆమ్రపాలికి... కీలక బాధ్యతలు..!!

## ఆ శాఖకు ఎండీగా నియమించిన చంద్రబాబు సర్కార్..

- అలాగే ఏపీ టూరిజం అథారిటీ CEOగాను పూర్తి అదనపు బాధ్యతలు
- కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు
- కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్
- ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియామకం
- జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా వాకాటి కరుణకు అదనపు బాధ్యతలు
- పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ
- సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియామకం
- ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు
- ఏపీకి వెళ్లాలని.. ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ
- ఐఏఎస్‌ల పరిపాలనా వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకుంటే..
- ముగింపు ఉండదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది
- పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు

2 లో



తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలిని ఏపీ టూరిజం ఎండీగా ప్రభుత్వం నియమించింది. అలాగే ఏపీ టూరిజం అథారిటీ CEOగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు


# ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను... బలోపేతం చేస్తుంది

## దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసుకుంది

- ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం
- సహా మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుంది
- రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని టాటా సన్స్ ఛైర్మన్
- ఎన్.చంద్రశేఖరన్ ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు




దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్‌లోని వడోదరలో సైనిక రవాణా విమానాల ఉత్పత్తి కోసం నిర్మించిన దేశంలోనే తొలి ప్రైవేటు కర్మాగారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసు కుంది. గుజరాత్‌లోని వడోదరలో సైనిక రవాణా విమానాల ఉత్పత్తి కోసం నిర్మించిన దేశంలోనే తొలి ప్రైవేటు కర్మాగారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం సహా మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు.





# తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై.. విమర్శలా?

**విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా?**

**వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా..**

> వైకాపా అధినేత జగన్‌కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా? అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా అని ధ్వజమెత్తారు. వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు.

- ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద
- రాష్ట్రం పరువు పోవడానికి మీరు కారణం కాదా జగన్..అని ఆగ్రహం వ్యక్తం
- 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఇంధన సర్దుబాటు ఛార్జీలను
- ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది మీరే కదా...
- తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగారు
- అలాంటి మీరు చంద్రబాబు పాలనను విమర్శించడమేంటి?
- మీరు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా
- హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది
- వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి
- పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేయలేదు
- మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు
- తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి?
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్

2 లో



**అమరావతి :** వైకాపా అధినేత జగన్‌కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా? అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా అని ధ్వజమెత్తారు. వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు

### అధికారులపై స్వామీజీ ఆరోపణలు

# సరికాదు: తితిదే

- తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తమకు
- స్వామివారి దర్శన టిక్కెట్లను ఇవ్వకుండా అవమానించారు
- వాస్తవంగా స్వామీజీ 50 మందికి బ్రేక్ దర్శనం, 550 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనం
- తిరుమలలో వసతి కల్పించాలని తితిదే అధికారులను
- కోరారు..తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది
- కాబట్టి ఆ రోజు ఇంతమందికి దర్శనం కల్పించడం సాధ్యం కాదని
- ఆ సంఖ్యను తగ్గించాలని అధికారులు కోరారు
- స్వామీజీ అడిగిన వారందరికీ శ్రీవారి దర్శనం టిక్కెట్లు ఇవ్వలేదనే
- కోపంతో మీడియా ఎదుట అధికారులపై ఆయన ఆరోపణలు

**తిరుమల :** తితిదే అధికారులపై శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ చేసిన ఆరోపణలు సరికాదని తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది. 'తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తమకు స్వామివారి దర్శన టిక్కెట్లను ఇవ్వకుండా అవమానించారని' శ్రీకాకుళం జిల్లా కృష్ణాపురం గ్రామంలోని ఆనందాశ్రమ పీఠాధిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ ఈ రోజు తిరుపతిలో మీడియా ఎదుట ఆరోపణలు చేశారు. దీనిపై తితిదే వివరణ ఇచ్చింది. 'వాస్తవంగా స్వామీజీ 50 మందికి బ్రేక్ దర్శనం, 550 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనంతోపాటు తిరుమలలో వసతి కల్పించాలని తితిదే అధికారులను కోరారు. సాధారణంగా తిరుమలలో ..2వ పేజీలో



# జర్మనీ నుంచి ఇక ఏటా 90వేల వీసాలు

- యావత్ ప్రపంచం భారత్ వైపు ఆసక్తిగా చూస్తోంది
- భారత్ మాటలను ప్రపంచ దేశాలు అత్యంత శ్రద్ధతో వింటున్నాయి
- మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నాయి
- భారత్‌తో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయి
- గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోదీ..
- భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని జర్మనీ చెప్పింది..
- అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మనచేతుల్లో ఉంది
- అభివృద్ధి సాగిస్తున్న కొద్దీ ప్రపంచ వేదికపై మన గౌరవం, ప్రభావం పెరుగుతుంది
- ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్‌వైపు కొత్త దృష్టితో ఆసక్తిగా చూస్తోంది
- మన దేశ శక్తిసామర్థ్యాలను గుర్తిస్తోంది... మన మాటలను శ్రద్ధగా వింటోంది- ప్రధాని మోదీ

2 లో


> మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి ప్రపంచ దేశాలు విస్తృతంగా చర్చించుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

యావత్ ప్రపంచం భారత్ వైపు ఆసక్తిగా చూస్తోందని, భారత్ మాటలను ప్రపంచ దేశాలు అత్యంత శ్రద్ధతో వింటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నాయన్నారు. భారత్‌తో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోదీ.. భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని జర్మనీ చెప్పిందని, అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మనచేతుల్లో ఉందన్నారు. "అభివృద్ధి సాగిస్తున్న కొద్దీ ప్రపంచ వేదికపై మన గౌరవం, ప్రభావం పెరుగుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్‌వైపు కొత్త దృష్టితో ఆసక్తిగా చూస్తోంది. మన దేశ శక్తిసామర్థ్యాలను గుర్తిస్తోంది. మన మాటలను శ్రద్ధగా వింటోంది. ఇక్కడి అవకాశాల గురించి ప్రతి ఒక్కరూ

# అరుదైన చిరు జ్ఞాపిక..

## ఆనందంతో పొంగిపోయిన సీఎం చంద్రబాబు

తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. గుర్తుగా ఏదైనా మంచి బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకుంది. తన ఆర్థిక పరిస్థితి ఎందుకూ సహకరించకపోవడంతో తల్లడిల్లిపోయింది. తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. గుర్తుగా ఏదైనా మంచి బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకుంది. తన ఆర్థిక పరిస్థితి ఎందుకూ సహకరించకపోవడంతో తల్లడిల్లి పోయింది. తన స్వహస్తాలతో గీసిన సీఎం చంద్రబాబు



రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయ డంతో చంద్రబాబు నాయుడు ఆనందంతో మురిసిపోయారు. తన స్వహస్తాలతో గీసిన సీఎం చంద్రబాబు రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో చంద్రబాబు నాయుడు ఆనందంతో మురిసిపోయారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై ఆ విద్యార్థిని రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు చిన్నారి లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై ఆ విద్యార్థిని రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు చిన్నారి లాస్యను అభినం దించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందజేయడంతో లాస్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చంద్రబాబు నాయుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందజేయడంతో లాస్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

## తప్పులన్నీ మీరు చేసి..
# కూటమి ప్రభుత్వంపై విమర్శలా?

**(మొదటిపేజీ తరువాయి)** పోవడానికి మీరు కారణం కాదా జగన్.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఇంధన సర్దుబాటు ఛార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది మీరే కదా. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగారు. అలాంటి మీరు చంద్రబాబు పాలనను విమర్శించడమేంటి? మీరు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేయలేదు. మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు. తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి?" అని ప్రశ్నించారు.

## జర్మనీ నుంచి ఇక ఏటా 90వేల వీసాలు

**(మొదటిపేజీ తరువాయి)** చర్చించుకుంటున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమ్రేలి జిల్లాలోని లాఠీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. మనతో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు. భారత్‌లో పెట్టుబడులకు అవకాశం ఉందా? అని ప్రతి దేశం అడుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. మన దేశంలో గత వారం పర్యటించిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ కూడా భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు.

### రోడ్డు పక్కన కుప్పలు తెప్పలుగా కరెన్సీ నోట్లు.. ఎగబడి ఏరుకున్నారు.. కట్ చేస్తే

**వేల్పూర్ మండలం అంక్సాపూర్ జాతీయ రహదారిపై కరెన్సీ నోట్లు కనిపించాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు ఎగబడి మరీ ఆ నోట్లను ఏరుకున్నారు. ఆ తర్వాత సీన్ రివర్సయింది. డీటేల్స్ తెలుసుకుందాం పదండి...**



చాలా మందికి రకరకాల ఆశలు ఉంటాయి. అలా రోడ్డుపై నడుచుకుంటే వెళ్తుంటే.. పైసలతో నిండిన బ్యాగు దొరికితే బాగుండు అని చాలామంది అనుకుంటూ ఉంటారు. ఆ ఆశ ఆశగా మిలిగిపోతుంది తప్ప.. రూపాయి బిళ్ల కూడా దొరికవు కొందరికీ. ఇక్కడ అలాంటి సీన్ నిజమైందండోయ్. రోడ్డుపై పోతుండగా ఐదువందల నోట్లు కుప్పలు తెప్పలుగా కనిపించినయ్.. ఇక ఊకుంటారా చెప్పండి..బండ్లు ఆపి మరీ దొరికినోళ్లు దొరికనట్లు మస్త్ ఏరుకున్నారు.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకుందాం పదండి. దేవుడు చాలా చెడ్డోడు జానకీ.. ఐదు వందల నోట్లు రోడ్ల మీద కుప్పలు తెప్పలుగా కనిపించినయ్ అని సంబరపడి తెచ్చుకున్నంతసేపు పట్టలేదు ఆ ఆనందం ఆవిర్వడానికి. ఎందకంటే.. అవి నకిలీ నోట్లు అని.. నిశితంగా చూస్తే అర్థమైంది. నిజామాబాద్ జిల్లా వేల్పుర్ మండలం అక్సాంపూర్ ఊరి శివారులో రొడ్డు పక్కన వంద రూపాల నోట్లు..ఐదు వందల నోట్లు చెట్ల కింద ఆకులు రాలి పడ్డట్టే కింద కనిపించినయ్. అటు వైపు వెళ్లే జనాలు పరుగులు తీస్తూ మరీ ఎగబడి ఎరుకున్నారు ఆ నోట్లని. మన పంట పండిందిరా అనుకుని ఆ నోట్లన్నీ జేబుల్లోకి నింపుకున్నారు.. తీరా నోట్లన్ని ఏరుకోని వాటిని తీక్షణంగా చూస్తే తెలిసింది అవి ఉత్త దొంగనోట్లని. దీంతో వాళ్ల ఆశలన్నీ ఆవిరయ్యాయి. జనాల ఆశల గురించి చెప్పేది ఏముంది కానీ.. అన్ని నకిలీ నోట్లు అక్కడ ఎవ్వరు తెచ్చి పడేశారు అనేదే పెద్ద డౌట్.. అంటే ఆ ఏరియాల ఏమన్న నకిలీ నోట్ల దందా నడుస్తుందా ..? లేదా పిల్లలు ఎవరన్నా ఆడుకుని ఆ నోట్లను అక్కడ పడేశారా? ఆయా కోణాల్లో ఎంక్వైరీ చేస్తున్నారట పోలీసులు.

# ఏపీలో ఆమ్రపాలికి కీలక బాధ్యతలు..

**(మొదటిపేజీ తరువాయి)** బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా వాకాటి కరుణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఏపీకి వెళ్లాలని.. ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ. అయితే డీవోపీటీ ఉత్తర్వులపై స్టే కోరుతూ ఏపీ కేడర్ ఐఏఎస్‌లు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణిప్రసాద్ దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఐఏఎస్‌ల పరిపాలనా వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకుంటే.. ముగింపు ఉండదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఏపీలో రిపోర్ట్ చేయగా.. పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అధికారులపై స్వామీజీ ఆరోపణలు సరికాదు: తితిదే

**(మొదటిపేజీ తరువాయి)**

ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ రోజు ఇంతమందికి దర్శనం కల్పించడం సాధ్యం కాదని ఆ సంఖ్యను తగ్గించాలని అధికారులు కోరారు. స్వామీజీ అడిగిన వారందరికీ శ్రీవారి దర్శనం టిక్కెట్లు ఇవ్వలేదనే కోపంతో మీడియా ఎదుట అధికారులపై ఆయన ఆరోపణలు చేశారు" అని తితిదే ప్రకటనలో పేర్కొంది.

# సముద్రంలో ఎదురీత..

**వాయుగుండం, తుఫాన్లంటేనే మత్స్యకారుల్లో భయం భయం**

మత్స్యకారులకు సముద్రమే దిక్కు. ప్రాణాలను పణంగా పెట్టి చేపల వేట కోసం ఉప్పొంగుతున్న సముద్రంలో ఎదురీదుతుంటారు. అంత రిస్క్ తీసుకుంటేనే వారికి రెండు పూటల తిండి దొరుకుతుంది. చేపల వేట జీవన్మరణ సమస్యగా ఉంటుంది. ఇటీవల కాలంలో సముద్రంలో మత్స్య సంపద తగ్గడంతో వీరి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. వేటకు వెళ్లిన జాలర్లు వట్టి చేతులతో తిరిగి రావాల్సి వస్తున్నది. దీనికితోడు అల్పపీడనాలు వారాలు, నెలల తరబడి వేటకు వెళ్లకుండా చేస్తున్నాయి. దీంతో మత్స్యకార కుటుంబాల పరిస్థితి ఒడ్డున పడ్డ చేపల్లా తయారైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా సముద్ర తీరంలోని 10 మండలాల్లో 74 గ్రామాలకు చెందిన 70 వేల మంది మత్స్యకారులు వేటనే జీవనాధారంగా జీవిస్తున్నారు. మత్స్యశాఖ గుర్తింపు పొందిన 42 మెకనైజ్డ్ బోట్లు, 2వేల 5వందల మోటారు బోట్లు ఉండగా.. మరో 1650 సంప్రదాయ పడవలున్నాయి. రెండు నెలల క్రితం సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే సమయం కావడంతో వేట నిషేధించారు. దీంతో వీరంతా 45 రోజుల పాటు జీవనోపాధిని కోల్పోయారు. గుర్తింపు పొందిన బోట్లు, పడవలపై వేట సాగించే వారికే ఏటా కరువు భత్యం చెల్లిస్తుండటంతో మిగతా వారు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా వృద్ధులకు ఫించన్ వచ్చే కుటుంబాలకు ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసా ఆర్థిక సాయం అందటం లేదు. ఈ పరిస్థితిలో వరుసగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల కారణంగా మళ్లీ వేటకు వెళ్లలేని దుస్థితి రావటంతో గంగపుత్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వరుస అల్పపీడనాల కారణంగా తమను వేటకు వెళ్లవద్దంటున్న అధికారులు ఇటు ఇళ్లలోకి నీళ్లు వచ్చి ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని కొత్తపట్నం పల్లెపాలెం మత్స్యకారులు వాపోతున్నారు. చేపల వేట నిషేధం సమయంలో తమకు గత ఏడాది చెల్లించాల్సిన మత్స్యకార భరోసాను ఇంతవరకు చెల్లించలేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరస్థితిలో వేట బాగా సాగితే బాగుండేదని, కానీ చేపలు కూడా అంతంతమాత్రంగానే పడుతున్నందున ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని తమ జీవితాలు అల్పపీడనాల సమయంలో మరింత దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస తుఫాన్లు, అల్పపీడనాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్న మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మత్స్యకారుల సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. మత్స్యకారుల భరోసా పథకాన్ని నీరుగార్చి ఇంతవరకు విడుదల చేయలేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు అల్పపీడనాల సమయంలో వేటకు వెళ్లలేని వారు వ్యాపారుల దగ్గర అప్పు చేయడంతో తక్కువ ధరలకే చేపలు అమ్ముకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మత్స్యకార కుటుంబానికి పాతిక కిలోల బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యావసరాలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గమ్మా నీ దర్శనానికి వస్తే..
# 4వ అంతస్థు కిటికీలో నుంచి పడి 4 ఏళ్ల చిన్నారి మృతి

**విజయవాడ మాచవరంలో విషాదం చోటుచేసుకుంది. ఓ హోటల్‌లో పైనుంచి పడి నాలుగేళ్ల చిన్నారి చనిపోయింది. ఆడుకుంటూ నాలుగో అంతస్తు నుంచి జారిపడింది చిన్నారి. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు.**

అప్పటివరకు అన్నతో కలిసి దొంగా పోలీస్ ఆడుకున్న ఆ పాప.. అంతలోనే విగతజీవిగా మారిపోయింది. ముద్దు ముద్దు మాటలతో.. తమ కళ్ల ముందు నవ్వుతూ తిరుగుతున్న పాప ఆకస్మాత్తుగా మరణించడంతో.. తల్లింద్రులు గుండెలు అవిసేలా రోదించారు. విజయవాడ మాచవరంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ హోటల్‌లో ఆడుకుంటున్న పాప.. 4వ ఫ్లోర్ రూమ్‌లోని కిటికీ నుంచి ప్రమాదవశాత్తూ పడిపోయి మృతి చెందింది. కనకదుర్గ దర్శనం కోసం విశాఖ నుంచి విజయవాడ వచ్చిన ఆ పాప కుటుంబానికి జీవిత కాల విషాదం మిగిలింది. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. పాప డెడ్‌బాడీని మార్చురీ తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన నాగరాజు కుటుంబం



శ్రీశైలం వెళ్తోంది. నాగరాజుకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. దారి మధ్యలో విజయవాడ దుర్గమ్మ దర్శనం చేసుకోవాలని అనుకున్నారు. నగరంలోని మాచవరంలోని ఓ హోటల్‌లో బస చేసేందుకు దిగారు. అయితే రాత్రి సమ యంలో అన్నాచెల్లెల్లు ఇద్దరూ.. గేమ్ ఆడుకుం టుండగానే.. దాక్కునేందుకు 4 ఏళ్ల చిన్నారి కిటికి డోర్ తెరుస్తూ.. ఆ ప్రయత్నంలోనే ప్రమాదవశాత్తు కిటికీ నుంచి జారి కింద పడిపోయి.. స్పాట్‌లోనే మృతి చెందింది. సమాచారం అంద గానే హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్న మాచవరం పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## హర హర అంటే బుడ బుడ మంటూ
# కోనేరులో నీరు బయటకు వస్తుంది

**ఈ ఆలయం ఎక్కడ ఉందో తెలుసా..?**

**ఆ పరమశివుడే అక్కడ స్వయంభుగా కొలువయ్యాడని నమ్మిన స్థానికులు స్వామివారి విగ్రహాన్ని బయటకు తీసి విరిగిన భాగాన్ని అతికించినట్టు చెబుతారు. ఇప్పటికీ లింగాకారంలో కొంత భాగం ఒక పక్క విరిగినట్లుగా, దానిని తిరిగి అతికించినట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాక అతికించిన భాగం నుంచి చమరిస్తున్నట్లుగా భక్తులకు కనిపిస్తుంది.**

**ఏలూరు :** చీకటిలో ఉన్న వస్తువును మనిషి తన సాదారణ కళ్ళతో చూడలేడు. అలా అని అక్కడ వస్తువు ఏమి లేదని చెప్పటం తర్కానికి నిలవదు. ఎందుకంటే దానికి రెండు పార్శ్వాలు ఉంటాయి. అలాగే మన కళ్ళు చూడలేనివి, తార్కిక వాదనలకు సమాధానం




దొరకనివి చాలానే ఈ భూమి పైన ఉన్నాయి. సైన్సు కొన్నిటికి సమాదానం చెబితే మరికొన్నింటిపై సమాదానాలు దొరకని పరిస్థితి కనిపిస్తుంది. ముఖ్యంగా హిందూ దేవాలయాల్లో ఎంతో విజ్ఞానం దాగి వుంది. వాటి నిర్మాణ విషయంలో ఎన్నో రహస్యాలు దాగి ఉన్నాయి. ఇలాంటి వాట్లో ఇపుడు ఏలూరు జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ ఆలయం, అక్కడి విశేషాల గురించి ఇపుడు తెలుసుకుందాం.. ఆలయాలు గత పూర్వ చరిత్రకు, వైభవానికి ఆనవాలుగా చెబుతుంటారు. కొన్ని ప్రసిద్ధ ఆలయాల్లో ఎన్నో వింతలు, మరెన్నో మహిమలు చూస్తుంటాం, వింటాము.. ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఆలయంలో కూడా సరిగ్గా అలాంటీ వింత సంఘటన భక్తులను భక్తి పారవశ్యంలో కట్టిపడేస్తుంది. ఏలూరు జిల్లా కలిదిండిలో అతి ప్రాచీన దేవాలయం ఒకటి ఉంది. ఆ ఆలయం పేరు పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం.. అయితే అక్కడ శివుడు లింగాకారంలో స్వయంభుగా కొలువై ఉన్నాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన కోనేరు ఉంది. ఆ కోనేరులో పంచబుగ్గలు ఉన్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించిన అనంతరం కోనేరు వద్దకు వెళ్లి హరహర అంటే చాలు ఆ వింత భక్తుల కంట పడుతుంది. ఎవరైతే భక్తులు కోనేరు వద్దకు చేరుకుని హరహర అంటారో కోనేరులోని పంచ బుగ్గల నుంచి నీరు బుడబుడా అని శబ్దం చేస్తూ పైకి వస్తుంది. ఆ వింతను చూసిన స్థానికులు ఆ భోగేశ్వర స్వామి మహిమగా కీర్తిస్తూ ఉంటారు. అయితే ఈ ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. ఈ ఆలయం కలిదిండికి తూర్పు ఆగ్నేయంలో నిర్మించబడి ఉంది. వేంగిరాజు రాజరాజ చోళుడు పరిపాలించిన సమయంలో ఈ దేవాలయం నిర్మించినట్టుగా స్థల పురాణంలో చెప్పబడింది. రాజ రాజ చోళుడు కుమారుడు రాజరాజ నరేంద్రుని కాలంలో ఒక రైతు నాగలితో పొలందున్నుతుండగా భూమిలో నాగలి కర్రుకు లింగాకారంలో ఉన్న శిల కనిపించింది. కొంత భాగం అది విరిగి అక్కడి నుండి రక్తం వరదలా పారింది. దీంతో ఆ పరమశివుడే అక్కడ స్వయంభుగా కొలువయ్యాడని నమ్మిన స్థానికులు స్వామివారి విగ్రహాన్ని బయటకు తీసి విరిగిన భాగాన్ని అతికించినట్టు చెబుతారు. ఇప్పటికీ లింగాకారంలో కొంత భాగం ఒక పక్క విరిగినట్లుగా, దానిని తిరిగి అతికించినట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాక అతికించిన భాగం నుంచి చమరిస్తున్నట్లుగా భక్తులకు కనిపిస్తుంది. ఈ ఆలయం కలిదిండికి 3 మైళ్ళ దూరంలో పొలాల మధ్య ఏకాంతంగా ఉంటుంది.. అక్కడి నుంచి విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకువచ్చేందుకు స్థానికులు ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. అంతేకాక స్వామివారు ఓ భక్తుని స్వప్నంలో సాక్షాత్కారమై కోడికూత, రోకటిపోటు వినలేనని, కనుక నా ఆలయాన్ని అక్కడే నిర్మించమని కోరినట్టుగా చెబుతారు. ఆ తరువాత కాలంలో లింగాకారం లభించిన చోటనే ఆలయ నిర్మాణం చేశారు. అంతేకాక ఆలయ ధ్వజస్తంభంపై స్వామివారి పాదాలు కూడా భక్తులకు కనిపిస్తాయి. పూర్వం వర్షాకాలంలో జోరున వర్షం కురుస్తుండటంతో స్వామివారి నిత్యార్చనకు ఆలస్యం అవడంతో స్వామివారు ధ్వజస్థంభం ఎక్కి చూచి అర్చకుల రాకను గమనించి ధ్వజస్థంభంపై నుండి దూకటంతో స్వామివారి పాదాల గుర్తులు ఏర్పడినట్లు ఆలయ స్థల పురాణంలో చెబుతారు. నేటికి కూడా ఆ పాద గుర్తులు భక్తులు ప్రత్యక్షంగా చూస్తున్నట్లు అర్చకులు చెబుతున్నారు. ప్రతి ఏటా మాఘ బహుళ ఏకాదశి నుండి అమావాస్య వరకూ శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి వారికి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా ఇక్కడ జరుపుతారు.

# ఫాంహౌస్ ఘటన వెనుక కుట్ర ఉంది..

**హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..**

**దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు.**



జన్వాడలోని ఓ విల్లాలో జరిగిన పార్టీ తెలంగాణ రాజకీయాలను హీటెక్కిస్తోంది.. పార్టీలో భారీగా విదేశీ మద్యాన్ని పట్టుబటడం.. డ్రగ్స్ వినియోగించినట్లు ఒకరికి పాజిటివ్ తేలడంతో పోలీసులు విచారణను వేగవంతంచేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ ఘటన వెనుక ప్రభుత్వ కుట్ర ఉందంటూ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు.. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. తనపై కూడా విచారణ జరుపుతున్నారని.. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారంటూ పేర్కొన్నారు. అసలు పార్టీ జరిగింది ఫామ్‌హౌస్ కాదు.. రాజ్ పాకాల కొత్తగా కట్టిన ఇల్లు అని హరీష్ రావు పేర్కొన్నారు. డ్రగ్స్ పార్టీ, రేవ్ పార్టీ అని మాట్లాడుతున్నారని.. లీకులు ఇస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ పేర్కొన్నారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్దులు ఉంటారా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనలేకనే.. కేటీఆర్ పై బురద జల్లుతున్నారని తెలిపారు. ఫాంహౌస్ ఫంక్షన్ లో కేటీఆర్ సతీమణి లేరన్నారు. కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారన్నారని.. సీఎం రేవంత్ రెడ్డికి విజన్ లేదంటూ హరీష్ రావు పేర్కొన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో కూడా ప్రజలు రోడ్డెక్కుతున్నారన్నారు. బండి సంజయ్ తనస్థాయికి తగ్గించుకుని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలకు BRS భయపడదన్నారు. హత్యా రాజకీయాలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీనే రోడ్డు మీదకొచ్చారని, పోలీసుల మీదనే నిర్భందాలు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డిది అంటూ హరీష్ రావు పేర్కొన్నారు. పోలీసులే రోడ్డు మీదకు రావటం చరిత్రలో మెదటసారని.. వివరించారు. రుణమాఫీపై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనను బాడీ షేమింగ్ చేశారని.. సీఎం వికృతమైన వైఖరిని చూస్తు ప్రజలు విస్తుపోతున్నారన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు కాదు.. 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని రాహుల్ గాంధీని తీసుకొని అశోక్ నగర్ కు వచ్చే దమ్ము రేవంత్ కు ఉందా? అంటూ హరీష్ రావు ప్రశ్నించారు. 15వేలు సంగతి అటుంచితే.. ఉన్న పది వేల రైతుబంధు కూడా లేకుండా చేసిన ఘనత రేవంత్ ది అంటూ ఎద్దేవా చేశారు.

పల్లె సాక్షి



### జిల్లా అభివృద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు

# ప్రముఖ పాత్ర పోషిస్తుంది

**నైపుణ్య గణనను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ టి.యస్ చేతన్**

**పుట్టపర్తి :** జిల్లా అభివృద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం డి ఆర్ డి ఏ కార్యాలయం నందు



సమావేశ మందిరంలో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన-2024 జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ హరీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సెక్టార్లు ప్రోగ్రెస్ కలిగి ఉండాలని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పరివర్తన చందనూన్నాయి, ఆటోమేషన్, కృత్రిమ మేధ, ఆర్థిక వ్యవస్థ కీలకపాత్ర పోషించునున్నాయి వీటి వల్ల కొత్త అవకాశాలతో పాటు కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు రానున్నాయి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. భవిష్యత్తులో రాగల మార్పులకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉద్యోగాలు పొందడానికి సిద్ధంగా ఉండాలి.గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ప్రతిష్టత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనను (skill census) సచివాలయ సిబ్బంది ను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ తెలియజేశారు. ఈ జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వారు చేయాల్సిన విధులు, మరియు నైపుణ్యం యాప్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ద్వారా జిల్లాలోని స్కిల్ ల్యాండ్ స్కేప్ మెరుగుపరచడానికి విద్యా ఉపాధి యోగ అవకాశాలు మధ్యగల అంతరాన్ని పూరించడానికి సమగ్ర స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తుందని తెలియజేశారు. దీనిలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి ఎంతో అవకాశాలు ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిచే అవకాశాలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమమని, కావున ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ఇంటిలో ఉన్న వారి పూర్తి వివరాలను పారదర్శకంగా నైపుణ్య మ్యాప్ నందు నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. ఈరోజు జిల్లా స్థాయి శిక్షణ తీసుకున్న వారు రేపు మండల స్థాయిలో మరియు మున్సిపల్ స్థాయిలో మిగతా సచివాలయ సిబ్బందికి, ఎంపీడీవో మరియు మున్సిపల్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించాలని తెలియజేశారు. శిక్షణ అనంతరం సచివాలయ సిబ్బందికి క్లస్టర్ మ్యాపింగ్ చేసి, నవంబర్ మొదటివారం స్కిల్ సెన్సెస్ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. ఎస్. డబ్ల్యూ. ఎస్ నోడల్ ఆఫీసర్, సుదర్శన్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ అశోక్ గారు పాల్గొన్నారు

### శ్రీ సత్యసాయి జిల్లా మూడవ రెవిన్యూ అధికారిగా

# భాద్యతలు చేపట్టిన విజయసారథి





**పుట్టపర్తి :** శ్రీసత్యసాయి జిల్లా మూడవ జిల్లా రెవిన్యూ అధికారిగా ఎల్ విజయ సారథి ఈరోజు కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ను టీఎస్ చేతన్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు పదవి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఏపీ ఐఐసీ నందు ఓ. ఎస్. డి గా పనిచేసే ఈరోజు డిఆర్ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీ సత్య సాయి జిల్లా రెండవ డిఆర్ఓ గా పనిచేసిన కొండయ్య ను విజయవాడ నందు జిఏడి నందు రిపోర్ట్ చేయవలసిందిగా ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి ఉన్నది.

### శ్రీ సత్య సాయి జిల్లా డి.ఎండహెచ్.ఓ ఆధ్వర్యంలో పి ఎం.పి.ఎస్.ఈ పైన కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు

# మీటింగ్ నిర్వహణ

**పుట్టపర్తి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో




పి.ఎం.పి.ఎస్.ఈ పైన కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో డి.ఎం%డ%హెచ్.ఓ డా.మంజీవాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని హెచ్ఐవి రహిత జిల్లాగా మరియు ఏ ఒక్కరు హెచ్ఐవి తో జీవించకుండా తగు జాగ్రత్తలు తీసుకొనెలా నియంత్రణ కార్యక్రమాలు అన్ని సంస్థలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి క్లస్టర్ ప్రోగ్రాం అధికారి శ్రీ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏపీ సాక్స్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న నివారణ కార్యక్రమాలు అన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు తీసుకెళ్లి హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. మరియు సియాజి క్యాబ్ కమిటీ మీటింగ్లను మరియు హెచ్ఐవి నివారణలో ప్రతి ఒక్కరు ముందుకు వెళుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ కమిటీ మీటింగ్ నందు సూచించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఎంపీ ఎస్సీ ప్రోగ్రాం ని జయప్రదం చేయాల్సిందిగా కోరడమైనది ఈ కార్యక్రమానికి ఏఆర్టి సెంటర్ మరియు ఐసిటిసి ప్రివెన్షన్ యూనిట్స్ మేనేజర్స్ మరియు కమ్యూనిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది మరియు చైల్డ్ ఫండ్ ఇండియా నెట్వర్క్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసి తగు సూచనలు తీసుకోవడం జరిగింది.కార్యక్రమానికి పి.యు పిఎమ్స్ ఆంజనేయులు మరియు ఎం.%డ%.ఈ అశోక్ తిప్పేస్వామి నవీన్, శ్రీనివాసులు, డిఆర్పి రమేష్ పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకండి

**ప్రజల కోసం బాధ్యతాయుతంగా పని చేయండి... పుట్టపర్తిలో సచివాలయాన్ని విజిట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

**పుట్టపర్తి :** ప్రభుత్వ పని దినాల్లో నిర్దిష్టమైన సమయంలో విధులకు హాజరుకా వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ సచివాలయం ఉద్యోగులకు సూచించారు. సోమ వారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి 1, 2 వార్డు సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు అక్కడ పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పని చేసే ఉద్యోగులు కొంతమంది గైర్హాజరు కావడంతో సంబంధిత రిజిస్టర్ బుక్ లో వారికి సెలవు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం బాధ్యతాయుతంగా ఉద్యోగులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం మనమంతా బాధ్యతతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని వారికి





సూచించారు. సమస్యలతో సచివాలయానికి వచ్చిన వారిని గౌరవించి కూర్చోపెట్టుకొని పనులు చేసి పెట్టాలని సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సచివాలయ ఉద్యోగులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు ఎమ్మెల్యే తో పాటు కమిషనర్ ప్రహల్లాద ,నరసింహులు ,సిబ్బంది,టీడీపీ నాయకులు సామ కోటి ఆదినారాయణ బేకరీ నాయుడు ,దేవేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి లో సోమవారం జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించారు. అక్కడ సభ్యత్వం తీసుకొంటున్న కార్యకర్తలతో వాటి తీరును ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలుగ్దుశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, బూత్ కమిటీ సభ్యులు మనోహర్ ,రమేష్ ,శ్రీరాములు ,బేకరీ నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య లో నైపుణ్యం పెంచుకోండి

**ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన మహిళా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి :** వృత్తి విద్యలు మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎస్బిఐ రోడ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , మహిళలు ముఖ్య విద్యలో మంచి నైపుణ్యాన్ని పెంపొం దించుకొని జీవనోపాధి పొంది ఆయా



కుటుంబాలను పోషించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి స్వకర్మ యోజన కింద మహిళలకు బ్యూటిఫికేషన్ మరియు పూలదండ్ల కుట్లు , బొకే ల తయారీ లో వారం రోజులపాటు శిక్షణ పొందాలని అందుకు రోజుకు 500 రూపాయలు చెల్లిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదినారాయణ రెడ్డి , సామకోటీ అదినారాయణ ,దేవా,పీఎం విశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు గాయత్రి విజయ్ కుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు

# పరిష్కారం చూపండి

**ఎక్కడైనా లంచం తీసుకున్నట్లు నా దృష్టికి వస్తే ఉపేక్షించను.**

**అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం**

**ప్రభుత్వ ప్రజా ఫిర్యాదుల దినోత్సవానికి హాజరైన పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**కొత్తచెరువు:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కొత్తచెరువు ఎంపీడీవో కార్యాలయంలో



నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వాటికి పరిష్కారం చూపాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి అధికారులు కానీ ,స్థానిక ప్రజాప్రతినిధులు కానీ ఎవరైనా లంచం తీసుకున్నట్లు తన దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యుత్ ,త్రాగునీరు, పారిశుధ్యం ,రెవిన్యూ, సమస్యలపై పిర్యాదులు స్వీకరించారు.వీటికి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కొత్త చెరువు లోని బీసీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకొని వర్షం వస్తె మొత్తం కారుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ,మండల టీడీపీ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు ,పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి

# త్వరితగతిన పరిష్కరిస్తాం

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన జనం**

**గోరంట్ల లో ప్రతిష్టాత్మకంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**వెల్లువలా వచ్చి.. సమస్యలు చెప్పిన మండల ప్రజలు**

**పార్టీలకతీతంగా ప్రజల కోసం పని చేయాలని మంత్రి సవితమ్మ అధికారులకు సూచన**

**పెనుకొండ :** ( పజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం ఎంపీడీఓ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్. డి.ఓ సువర్ణ తో కలసి నిర్వ హించిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మలి . మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికి అక్కడే సమస్యలు ను కొన్నింటిని పరిష్కరించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పథకాలు అందాలన్నారు. ఎక్కువగా భూమి అక్రమాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు,






రోడ్డు సమస్యలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వైసీపీ నాయకుల భూదాహం వలన ఈరోజు ఎంతో మంది సామాన్యులు ఇబ్బంది పడుతున్నారన్నారు.గత ప్రభుత్వం లో ఇలాంటి అక్రమాలకు కొందరు అధికారులు కూడా సహకరించారన్నారు. వీటిన్నింటినీ పరిష్కారిస్తామని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు పింఛన్లు ,అందిస్తామన్నారు. అర్జీలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతోంది. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి సవితమ్మ గారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**టీడీపీ నాయకుడు లెక్కల చెన్నప్ప భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**కొత్త చెరువు:** కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. కొత్తచెరువు మండలం వెంకటాపురంలో మృతి చెందిన టిడిపి నాయకుడు వెంకటేష్ తండ్రి లెక్కల చెన్నప్ప భౌతికాయానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళు లర్పించారు. టిడిపి నాయకుడు చెన్నప్ప మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి మృతుడు చెన్నప్ప కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. చెన్నప్ప మృతి అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు కొడవగానిపల్లి శివ ,లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పల్లె సాక్షి
APTEL 2022 / 16169
pallesakshi2022@gmail.com
మంగళవారం 29 అక్టోబర్, 2024

### సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

# కార్యక్రమంలో వచ్చిన వినతులు 201

**జిల్లాలో ఈనెల 13 తేదీ నుంచి 24 తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాన్ని అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించి నివేదికలు త్వరితగతిన ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి,** జిల్లాలో ఈనెల 13 తేదీ నుంచి 24 తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాన్ని అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించి నివేదికలు త్వరితగతిన ప్రభుత్వానికి నివేదికలు



అందజేయాలిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నా రు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 201 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలనుస్వీకరించేకార్యక్రమంలో డి ఆర్ ఓ కొండయ్య, డిఆర్డిఏ పిడి నరసయ్య, డిపిఓ సమత, ల్యాండ్ అండ్ సర్వే విజయశాంతి బాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని పరిశీలించి రీ ఓపెన్ కాకుండా సకాలంలో పరిష్కరించాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు వివిధ సమస్యల కొరకు వస్తుంటారని వారిని కార్యాలయ చుట్టూ తిప్పకుండా వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చాలాసమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారి%శీ%చుటకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లా కేంద్రానికి పదేపదే ఒకే సమస్య మీద అర్జీదారులు వస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో స్వీకరించే అర్జీలునమోదుకావడం తోపాటు సమస్యలను పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ, భూ సర్వే, సదరం క్యాంపుల నిర్వహణ, నవంబర్ 1న క్షేత్రస్థాయిలో పెన్షన్ల పంపిణీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనుల పురోగతిపై సమీక్షించారు. నియోజకవర్గం మరియు మండల ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బాధ్యతలను తీసుకొని ఆయా శాఖలవారీగా వచ్చినసమస్యలనుపరిష్కరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ నవంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకే మొదలు కావాలన్నారు.ఇందుకు సంబంధించి బ్యాంకులలో నగదు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 30వ తేదీనే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలని, బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా సజావుగా జరిగేలా చూడాలని ఎల్డిఎంని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో రాష్ట్రస్థాయిలో జిల్లా టాప్ – 3లో ఉండాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ఒకటవ తేదీన ఉదయం 5:30 గంటల నుంచి నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వచ్చిన వినతులు...** కొత్తచెరువు మండలంకు చెందిన శ్రీనివాసులుకు సర్వే నెంబరు 594/1,2 లో 1. సెంట్ల భూమి కలదని భూమిని ఆన్లైన్ చేయాలని.. కోరుతూ.. అర్జీ సమర్పించారు. రొద్దం మండలం పెద్ద గువ్వలపల్లి నివాసి హనుమంత్ రెడ్డి కి చెందిన పొలంలో ఉన్న బోరు నుండి ఇతరుల అక్రమంగా తన నీటిని తీసుకుంటున్నారని అర్జీ ద్వారా జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. నల్లమడ మండల కేంద్రానికి చెందిన శివయ్యకు అర్హత ఉన్న కూడా వృద్ధాప్య పెన్షన్ మంజూరు కాలేనందున తనకు న్యాయం చేయవలసిందిగా అర్జీ ద్వారా విన్నవించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ , విజయప్రసాద్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, ఎల్. డి. ఎం. రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, పరిశ్రమ శాఖ జీఎం నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి భాష వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈ పి ఆర్ మురళి మోహన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏపీ మార్క ఫేడ్ అధికారి గీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా

# కలిసిన నూతన డిఆర్ఓ



**అనంతపురం :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ను నూతన డిఆర్ఓగా నియమితులైన ఏ.మలోల మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే
### దగ్గుపాటి ప్రసాద్ గారిని మర్యాద పూర్వకంగా

# కలిసిన నూతన డిఆర్ఓ మలోల



**అనంతపురం :** అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సోమవారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను నూతన డిఆర్ఓగా నియమితులైన ఏ.మలోల మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు

# పుట్టపర్తి ప్రశాంతతకు మారుపేరు...

### పుట్టపర్తి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి..సత్యసాయి బాబా వేడుకలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దండీ

### పుట్టపర్తి చిత్రావతి నది పరిసర ప్రాంతాల్ని మున్సిపల్ కమిషనర్ తో పాటు పరిశీలించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి :** పుట్టపర్తి అంటేనే ప్రశాంతతకు మారుపేరు అని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు ప్రశాంతి నిలయంగా పేరుగాంచిన పుట్టపర్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ అధికారులకు సూచించారు శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని అప్పటిలోగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించి పుట్టపర్తి పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ యంత్రంగానికి ఎమ్మెల్యే సూచించారు పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోనీ చిత్రావతి నది ఒడ్డున ఉన్న అన్ని పరిసర ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద తో పాటు సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించారు.ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, మున్సిపల్ అధికారులు ఉన్నారు. పుట్టపర్తి చిత్రావతి లోకి వస్తున్న వరద నీటిని ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ ఉన్న వాతావరణం పరిసర ప్రాంతాలను పరిశీలించి ఈ ప్రాంతం సత్యసాయి బాబా గారు నడయాడిన అత్యంత పవిత్రమైన ప్రదేశమని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో చాలా సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. సత్యసాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని దేశ విదేశాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తుంటారని వారికి అనుగుణంగా వసతులు కల్పించాలన్నారు. చిత్రావతి నది ఒడ్డున అత్యంత సుందరంగా ఒక అద్భుతమైన అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ కమిషనర్ ప్రహ్లాద వెల్లడించారు. చిత్రావతి నది ఒడ్డున వాకర్స్ నడించే



ప్రాంతంలో టైల్స్ పూర్తిగా పగిలిపోయి గుంతలు గా ఉండడంతో అక్కడ కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. చుట్టుపక్కల చెత్తా చెదారం,పిచ్చి గడ్డి మొక్కలు ఉండడాన్ని గమనించి ఈ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ముందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశించారు. చిత్రావతి నది ఒడ్డున విద్యుత్ లైట్లు బాగా పనిచేసేలా చూడాలన్నారు. సాయంత్రం వేళలో చిత్రావతి పరివాహక ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టి భక్తులకు మనో వికాసాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించేలా చూడాలని సూచించారు. పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలకు దేశ విదేశాల నుంచి ఎంతో మంది భక్తులు విచ్చేస్తారని వారికి తగిన వసతులు ,మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. పుట్టపర్తి పట్టణం అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద కు సూచించారు.

**పుట్టపర్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్య కట్టడి చేయండి**

**పుట్టపర్తి పోలీసులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర...** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభం కానున్నాయని పుట్టపర్తి పట్టణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా పూర్తిగా అరికట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి పోలీసులకు సూచించారు. సత్యసాయి బాబా మందిరం కు వెళ్ళే దారిలో గణేష్ గేటు, ప్రశాంతి నిలయం గేటు వద్ద ,ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో ఎప్పుడు ఆటోలు ,ప్రవేట్ వాహనాలు అడ్డు పెట్టి మహిళా భక్తులకు అసౌకర్యం కలిగించేలా వ్యవహరిస్తున్నట్లు తనకు పిర్యాదులు అందాయని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి పట్టణం లో ప్రజలకు ,భక్తులకు మంచి వాతావరణాన్ని కల్పించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు , చెర్లోపల్లి దేవా రెడ్డి ,స్థానిక కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి..

### అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీ

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ ఆదేశించారు.



**పుట్టపర్తి :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 45, అర్జీలను స్వీకరించారు. ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు, మోసాలు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, ఆన్ లైన్ మోసం , ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. వారి సమస్యలను విని సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. బాధితుల యొక్క సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 45 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి ISO 9001:2015

# సర్టిఫికేట్ గుర్తింపు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చేతులమీదుగా ISO 9001:2015 సర్టిఫికేట్ తహసీల్దార్ కు అందజేత




**అనంతపురం :** గుంతకల్లు మండల తహసీల్దార్ కార్యాలయానికి ISO 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించింది. గుంతకల్లు పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో సోమవారం గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ISO 9001:2015 సర్టిఫికేట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చేతులమీదుగా తహసీల్దార్ రమాదేవికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ISO 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇందుకు బాగా పని చేసిన తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా అయినా ISO 9001:2015 సర్టిఫికేట్ ను పొందాలంటే 39 రకాల ప్రమాణాలు అవసరం అవుతుండగా, ఐఎస్ఓ ప్రతినిధులు వచ్చి అన్ని రకాల ప్రమాణాలు ఉన్నాయని హైదరాబాదులోని గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గుంతకల్లు తహసిల్దార్ కార్యాలయానికి ISO 9001:2015 సర్టిఫికేట్ ను అందించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ షేక్షావలి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు నిలబడతాయి..

### జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్

### పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం..

### పోలీస్ సిబ్బందితోపాటు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత. రైతులు ఉపాధ్యాయులు, పాత్రికేయులు, వ్యాపారస్తులు 250 మంది రక్తదానం చేశారు.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ...మంచి మార్గంలో నడవాలని యువతకు పిలుపు..

**పుట్టపర్తి :** రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడతాయని, జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ అభిప్రాయపడ్డారు. పోలీసు అమర వీరుల సంస్మరణ








వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆవరణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది సాంస్కృతి కళాశాల విద్యార్థిని విద్యార్థులు,యువత, రైతులు ఉపాధ్యాయులు, పాత్రికేయులు, వ్యాపారస్తులు, పుట్టపర్తి, ఓడిసి, నల్లమాడ, అమడ గురు, కొత్తచెరువు, ప్రాంతాల నుండీ పెద్ద ఎత్తున యువత స్వచ్ఛంధంగా పాల్గొన్నారు. 250 మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ప్రతీ ఏటా అక్టో బర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. సమాజ భద్రత, రక్షణ క్రమంలో పోలీసులు ప్రాణ త్యాగం చేస్తున్నారని... ఆ అమర వీరుల సేవలు, త్యాగాలు స్మరించుకుంటూ సంస్మరణ దినం మరియు వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి పోలీసుల సేవలు, త్యాగాలు, దైనందిన విధులు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు.. అమరులైన పోలీస్ కుటుంబాలను గౌరవించి ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సాయం కూడా అందజేయడం జరిగిందన్నారు ప్రజలు, విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు, ఓపెన్ హౌస్, యూనిట్ రన్, కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత చెడు అలా వాట్లకు బానిసలు కాకుండా,మంచి మార్గంలో నడవాలని సూచించారు. మంచి పోలీసింగ్ విధానంతో జిల్లాలో మునుముందు కూడా మంచి కార్యక్రమాలు చేపట్టి ముందుకెళ్తామన్నారు. సైబర్ నేరాల పట్ల యువతకు అవగాహన కల్పించి వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, మద్యంలకు బానిసలు కావడం వల్ల జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తున్నారని పూర్తిగా యువత ఇటువంటి వాటిని స్వస్తి పలికి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని పరిశీలించి పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రక్తదాన శిబిరం ఎంతో గొప్పదని సమాజంలో ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు ఈ రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఆర్డిటి సంస్థ సిబ్బంది చేత నిర్వహించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,ఏ. ఆర్. డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్. ఐ. లు వలి మహేష్, సి ఐ లు, సునీత, సురేష్, నరేందర్ రెడ్డి, ఇందిర, ఆర్డిటి డాక్టర్ పీటర్, సికేపల్లి కొత్తచెరువు డాక్టర్లు రాజశేఖర్ రెడ్డి విలాస్, శ్రీలత, ఆర్డిటి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కిషోర్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్సైలు, లింగన్న వెంకటనారాయణ మల్లికార్జురెడ్డి,దాదా పీర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, యువతి యువకులు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు

జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు

**రాయచోటి పల్లె సాక్షి ప్రతినిధి :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో



నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు భరోసానిస్తోంది. ప్రజా దర్బార్ కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్ కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైయస్సార్ నేతలు

చల్లా బాబు సమక్షంలో..





**రొంపిచర్ల పల్లె సాక్షి ప్రతినిధి** పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ కి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దేశిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రమణారెడ్డి, గల్లా కృష్ణయ్య వీరితోపాటు దాదాపు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని వారు తెలిపారు.

## ఏనుగుల దాడిలో మృతిచెందిన కుటుంబానికి
# 5లక్షలు చెక్ అందజేత

**పీలేరు పల్లె సాక్షి ప్రతినిధి** ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందిన బంధార్లపల్లి రైతు చిన్న రాజారెడ్డి కుటుంబానికి జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాలు మేరకు ఫారెస్ట్ బీట్



ఆఫీసర్ గిరినాథ్ సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలోఏ బి ఓ జ్యోతి ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గతంలో ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబాల వారికి నష్టపరిహారం ఐదు లక్షలు చెల్లించేవారు అయితే కూటమి ప్రభుత్వం అధికారులను వచ్చిన తర్వాత ఈ నష్టపరిహారాన్ని 10 లక్షల పెంచారు.ఇటీవలే పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి 5 లక్షల రూపాయల చెక్కును మృతుడు రాజారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేయగా, మలి విడత చెక్కును అటవీ శాఖ సిబ్బంది అందజేయడంతో ఆ కుటుంబం హర్షం వెలి బుచ్చారు.


## ప్రజా ఫిర్యాదుల వేదిక లో పాల్గొన్న కలెక్టర్



చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పలమనేరు ఆర్డిఓ ను కలసిన బిజెపి పట్టణ అధ్యక్షులు
# అబ్బూరి తాతయ్య నాయుడు

**పలమనేరు పల్లె సాక్షి ప్రతినిధి** పట్టణ సమీపంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో పి భవాని ను పలమనేరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నాయుడు




సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఆ మేరకు ప్రధానమంత్రిమోది . శ్రీ రామ భద్రాచార్య ల ఫోటోలు ఆర్డీవోకు అందజేశారు. పట్టణ పరిధిలోని గాంధీ నగర్ లో ఉన్న హిందువుల స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతుందని గతంలో కూడా ఆర్డీవోలకు వినతిపత్రాన్ని అందజేశానన్నారు. కావున స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా ఉండాలని ప్రధాన ఉద్దేశంతో పురందేశ్వరి వద్దకు వెళ్లి ఆమె సంతకం చేసి వినతి పత్రాన్ని గతంలో ఆర్డీవోకు అందజేశానన్నారు. ప్రస్తుతం నూతనంగా ఆర్డీవో భవాని రావడంతో ఆర్డీవో కార్యాలయంలో కలసి స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారని అబ్బూరి తాతయ్య నాయుడు తెలిపారు.

## నవంబర్ 8 నుండి 15 వరకు ప్రజా సమస్యలపై జరిగే
# క్యాంపెయిన్ జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు

**పలమనేరు పల్లె సాక్షి ప్రతినిధి :** సిపిఎం చిత్తూరు జిల్లా 14వ మహాసభలు చిత్తూరు నగరంలో భారీ స్థాయిలో విజయవంతమయ్యాయని సోమవారం పలమనేరు లో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడారు. ఈ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రెండవ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం చేయడం జరిగింది. జిల్లాలో ప్రధానంగా రైతులు సమస్యల పైన కార్మికుల సమస్యల పైన మహిళలపై దాడులకు వ్యతిరేకంగా, దళితులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా అనేక రకాల పోరాటాలు నిర్ణయించడం జరిగింది. పలమనేరు ప్రాంతంలో కూడా దళితులపై దాడులు భూకబ్జాలు జరిగినప్పుడు పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యలు కోసం గ్రామ సర్వే వాటిని సమగ్రంగా నిర్వహించాలని మహాసభ డిమాండ్ చేసింది అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న భారాలకు



వ్యతిరేకంగా రైతాంగ వ్యతిరేక కార్యక్రమాల పై నవంబర్ 8 నుండి 15 వరకు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విస్తృతంగా క్యాంపియన్ చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అధికార యంత్రాంగం పేదల భూములకు సరైన రికార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక రకాల సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటానికి పదును పెడుతున్నామని భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అధికార యంత్రాంగం కూడా ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా,ఓబులురాజు,భువనేశ్వరి పాల్గొన్నారు. **మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక..**జిల్లా కార్యదర్శిగా వాడ గంగరాజు జిల్లా కమిటీ సభ్యులకు కె.సురేంద్రన్, ఓబుల్ రాజు,గిరిధర్ గుప్తా, షకీలా ,భువనేశ్వరి లు ఎన్నికయ్యారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను
# తక్షణమే పరిష్కరించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

**తిరుపతి , పల్లె సాక్షి ప్రతినిధి, అక్టోబరు 28,** తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న ప్రతి ఒక్క అర్జీకి ఆ వారం లోపల సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని





సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. సోమవా రం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్న అధికా రులకు అనేక అర్జీలను ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి అర్జీదారుడు సుమారు 5 6 వారాలకు తక్కువ కాకుండా తిరుపతికి వచ్చి అర్జీలు సమర్పిస్తున్న సమస్య పరిష్కారం కాకుండా అలాగే కొనసాగడం అధికా రుల పనితీరును గుర్తు చేస్తున్నదని అన్నారు.సమస్య పరిష్కారం కోసం అర్జీ వస్తే జిల్లా కలెక్టర్ ఆఫీసులో అర్జీలు పైన రాసి పంపుతున్న ఏఆర్జికి సక్రమమైన పరిష్కారంగానీ,సమాధానాలు గాని కిందిస్థాయి మండల అధికారులు ఎవరూ చేపట్టకపోవడం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమస్య నాన్పుడికి మరింత ఆద్యం పోస్తున్నట్టుగా అనిపిస్తుంది అన్నారు. అందుకు ఉదాహరణగా ఏర్పేడు మండలం పల్లవ హరిజనవాడకు చెందిన బోడేయ్య భూ సమస్య మరియు అమ్మపాలెం చెందిన దేశమ్మ భూ సమస్య వెంకటగిరి మండల పరిధిలో ఉన్న ఫారెస్ట్ భూ సమస్య , ముసిలిపేడు ఎస్టీల భూములను అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారులు ఆర్ ఐ వీఆర్వోలని అడ్డం పెట్టుకొని రికార్డులు తారుమారు చేసుకుని మామిడి తోట ను ఆక్రమించుకోవడం , రామాపురం ఎస్టీ భూములకు రెవెన్యూ వారి సర్వే జయించి ప్రతి లబ్ధిదారునికి హద్దులు చూపించాలని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అనేక ప్రజా సమస్యలపై వారం వారం అర్జలు ఇస్తున్న వాటికి పరిష్కారం చూపకపోవడానికి బలమైన కారణం ఏమిటో అధికారులు తెలియజేయాలని డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం కాలేదు అని అంటే అధికారులకు పేదవాళ్లు లంచాలు ఇవ్వలేదన్న కారణంతో చేయకపోవడం లేదా అగ్రకుల పెత్తందారులకు భయపడి పేదల సమస్యలను పట్టించుకోకపోవడం అర్థం కాని పరిస్థితి వస్తున్నదని ఇది ఇలాగే కొనసాగితే లబ్ధిదారులందరినీ పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం కదిలించి ఆందోళన కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిస్తూ తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని అర్జీలు అన్నిటికీ సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులకు హుకుం జారీ చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటియుసి నాయకులు లాజర్, మిడ్ డే మీల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుశీల , మణి , ఆదెమ్మ, బోడేయ్య, వెంకటయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు,ఎంపీ కేశినేని చిన్ని ని మర్యాదపూర్వకంగా
# కలసిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు

గూడూరు లో మహిళా క్రికెట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**గూడూరు,అక్టోబర్28(పల్లె సాక్షి ప్రతినిధి) :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు,ఎంపీ కేశినేని చిన్ని,కార్యదర్శి సానా సతీష్ లను ఉమ్మడి నెల్లూరు జిల్లాలో క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కొణిదల మునిగిరీష్,మాజీ కార్యదర్శి డి.శ్రీనివాసులు రెడ్డిలు సోమవారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఉమ్మడి నెల్లూరు జిల్లా క్రికెట్ క్రీడాభివృద్ధికి చేపట్టవలసిన పలు అంశాలపై రాష్ట్ర అసోసియేషన్ పెద్దలతో చర్చించారు.డివిజన్ కేంద్రమైన గూడూరు లోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో పెద్ద సంఖ్యలో క్రికెట్ క్రీడపై ఆసక్తి కలిగిన





విద్యార్థినులు విద్యను అభ్యసిస్తుంటారని తెలిపారు.ఈ ప్రాంతంలో మహిళా క్రికెట్ ను ప్రోత్సహించేందుకు మహిళా క్రికెట్ ఉప శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేయించాలని మునిగిరీష్ కేశినేనికి విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన ఆంధ్రా అసోసియేషన్ పెద్దలు గూడూరు లో మహిళా క్రికెట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు మునిగిరీష్ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కడా పిడి వికాస్ మరమ్మత్

**కుప్పం , పల్లె సాక్షి ప్రతినిధి, అక్టోబరు 28,** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వార ప్రజలు పిర్యాదులు చేస్తున్న సమస్యల ను పరిస్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తామని కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వికాస్ మరమ్మత్ అన్నారు. సోమవారం కుప్పం



కడా కార్యాలయసమావేశపు హాలులో కడపిడి వికాస్ మరమ్మత్ ఆధ్వర్యంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను కడ పిడి వికాస్ మరమ్మత్ స్వీకరించారు. సంబధిత శాక అధికారుల కు అర్జీలను ఎండార్స్ చేశారు. అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కడ డ సిబ్బంది ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతలు ఆరు మంది అరెస్టు

డి.ఎస్.పి పార్థసారథి వెల్లడి

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి,అక్టోబరు 28 ,** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గ పరిధిలో రామకుప్పం , శాంతి పురం మండలం లలో అక్రమంగా గంజాయి సాగుచేసే వారిని , అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వారిని గుర్తించి ఆరు మందిని సోమ వారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు కుప్పం పోలీస్ శాఖ డిఎస్పి పార్థసారథి సోమవారం సాయంత్రం డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రామకుప్పం మండలం కుప్పిగానిపల్లికి చెందిన జయప్ప, గురుకుల మడుగు గ్రామానికి చెందిన గోవింద స్వామి, కృష్ణన్ , శాంతి పురం మండలం కు చెందిన అబకల దొడ్డి గ్రామానికి చెందిన చంద్రప్ప , కుప్పం మండలం కు చెందిన సా మగుట్టపల్లి కు చెందిన హనుమంతు , చీగల పల్లికి



చెందిన రామచంద్ర ప్ప, లను అరెస్ట్ చేసి వారివద్ద నుండి ఎండు గంజాయి 1.2 కె జిలు , 84 కె జిల సాగు చేసిన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుప్పం నియోజకవర్గం లో గంజాయి సాగు చేసిన , అక్రమంగా విక్రయించిన అటువంటి వారిని గుర్తించి పి డి యాక్ట్ ను నమోదు చేస్తామని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం అర్బన్ సీఐ జిటి నాయుడు, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు నరేష్, శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది చిన్న స్వామి, పరమేష్, నటరాజ్ , రత్నప్ప, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి
మంగళవారం 29 అక్టోబర్, 2024

### కాంగ్రెస్ శ్రేణులతో రాంభూపాల్ రెడ్డి

# ఆత్మీయ సమావేశం

**కార్వేటినగరం, అక్టోబర్ 27(పల్లె సాక్షి):** మండలంలో అన్నూరు పంచాయతీ నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఆత్మీయత సమావేశం నియోజకవర్గ ఇన్చార్జ్



రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ రాంభూపాల్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పాల్గొన్నారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, 2029 జరగనున్న సాధారణ ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త మండలం, పంచాయితీ, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం అందించడంలో విఫలమైందని దుయ్యబట్టారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అందుకు కార్యకర్తలు అందరూ రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల అధ్యక్షులు కందుకూరి హూమేష్, పాలసముద్రం మండల అధ్యక్షులు పుష్పరాజ్, మాజీ రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు గౌతమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను సెల్ ఫోన్ లకు

# దూరంగా ఉంచాలి

**కల్లూరు, పల్లె సాక్షి ప్రతినిధి,** విద్యార్థులను తల్లిదండ్రులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి చదువుపై శ్రద్ధ చూపే విధంగా చూడాలని ప్రిన్సిపాల్ తులసి రామ్ ఉన్నారు



పులిచెర్ల మండలం నందవనం (కొత్త పేట) నందు ఈరోజు తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ తులసిరాం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నా రు. విద్యార్థుల యొక్క ప్రతిభ, విద్యార్థుల హాజరు మరియు స్టడీ అవర్స్ అదేవిధంగా యూనిట్ టెస్ట్ , క్వార్టర్లీ పరీక్షలలో విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అంతేగాక తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్ లకు దూరంగా వుంచి,ఇంటి వద్ద చదివించాలని క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను కూడా వ్యక్తం చేశారు.

### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యతను

# పరిశీలించిన న్యాయవాది

**కల్లూరు, పల్లె సాక్షి ప్రతినిధి,** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పాకాల కోర్టులో పనిచేయుచున్న న్యాయవాది మరియు నోటరీ సలీం జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల , కల్లూరు నందు విధ్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి పిల్లలతో పాటు భోజనాన్ని రుచి చూచి విద్యార్థులకు రోజువారి అందిస్తున్న కోడిగుడ్లు ,చిక్కీలు ,మరియ మెనూ వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేసారని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు .ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూసించారు .ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, రాజేంద్ర ,దొరస్వామి ,రాజశేఖర్ మరియు కోర్టు సిబ్బంది ఉన్నారు.

### బి సి ఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను అభినందించిన

# జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి పల్లె సాక్షి ప్రతినిధి** విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని, రాణించాలని తెలుపుతూ బిసిఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అభినందించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు మంగళం స్థానిక బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారిని కలిశారు. జంప్ రోప్ పోటీల్లో



అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఇలాగే క్రీడల్లో ముందుకు సాగాలని మరెన్నో విజయాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి గౌరవాన్ని ప్రతిష్టతను తేవాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిల వరకు ప్రోత్సహించిన కరస్పాండెంట్ ప్రియా ను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీనను తిరుపతి జెసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డీసి దేవేంద్ర రెడ్డి, పిడి డిఆర్డిఎ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సులు ప్రారభించిన మంత్రి సవితమ్మ

**శ్రీ సత్య సాయి టుడే పల్లెసాక్షి అక్టోబర్ 28 :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణం కేంద్రం ఆర్టీసీ బస్ స్టా%శీ%డ్ వద్ద నూతన రెండు ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన మంత్రి సవితమ్మ గారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పది లక్షల కోట్లు అప్పు చేసినా, మౌళిక వసతులు కోసం రూపాయి ఖర్చు పెట్టలేదు. రోజు లక్షల మందిని చేరవేసే ఆర్టీసీలో కొత్త బస్సులు అనేవి కొనకుండా వదిలేసారు.కూటమి ప్రభుత్వం రాగానే, ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేని ప్రయాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర వ్యాప్తంగా




400 కొత్త ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసారని మంత్రి సవితమ్మ తెలియచేసారు. ఇందులో ఒక బస్సు పెనుకొండ నుండి తిరుపతికి మరొక బస్సు పెనుకొండ నుండి కర్నూల్ కు తిరుగుతాయని మంత్రి తెలియజేశారు అదేవిధంగ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సైగా ప్రవీణ్ బాధ్యతలు



**బెల్లంకొండ అక్టోబర్ 28 పల్లె సాక్షి,** బెల్లంకొండ మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా డి.ప్రవీణ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆయన బెల్లంకొండ స్టేషన్ కు రావటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై.ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

### ఉచిత వైద్య కంటి శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోండి

**టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు,అక్టోబర్ 28,(టుడే పల్లెసాక్షి )** మండల కేంద్రమైన పెద్దకడబూరులో నేడు ఉదయం 10 గంటలకు కర్నూల్ ఆమీలియా హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిఖరం నిర్వహిస్తున్నారని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి సోమవారం తెలిపారు. కావున ప్రజలు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి వచ్చేవారు ఆధార్ కార్డ్ ఆరోగ్యశ్రీ కార్డు తీసుకురావాల్సిందిగా గ్రామ ప్రజలును కోరారు....

### మంత్రాలయం నియోజకవర్గం సమస్యలను షర్మిల దృష్టికి

# తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి మురళి దొర**

**మండల అధ్యక్షులు బి.ఆనంద్ రాజు**



**పెద్దకడబూరు,అక్టోబర్,28 టుడే పల్లెసాక్షి** మంత్రాలయం నియోజకవర్గంలోని మండలాల్లో నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మురళి దొర,పెద్దకడబూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రాజు సోమవారం విజయవాడలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసి వివరించారు. ఆదోని–పెద్దకడబూరు రహదారి నిర్మాణం చేపట్టేలా రైతులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.

### గత పాలకుల తప్పిదాల వల్లే నేడు

# రైతులకి కన్నీరు... మంత్రి సవితమ్మ

**శ్రీ సత్య సాయి జిల్లా టుడే పల్లెసాక్షి అక్టోబర్ 28 :** శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి లోని చెరువు కింద ఉన్న హంద్రీ–నీవా కాలువను,రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించిన



మంత్రి సవితమ్మగారు., హంద్రీ–నీవా కాలువ త్రవ్వేటపుడే తమ ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకెళ్ళా మని,కాలువ త్రవ్వే అధికా రులకు వినతి పత్రం అందించామని,పది సంవత్స రాలు గడుస్తున్న తమ కష్టాలు తీరలేదని,తమ పంట పొలాలకు నీరు లేక నష్టపోతున్నామని మంత్రి సవితతో మొర పెట్టుకున్నరు రైతులు,ఈ సందర్భంగ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ,వెంటనే రైతు పంట పొలాలకు వెంటనే నీరు అందేలా చూడాలన్నారు చూడాలని అధిలారులను ఆదేశించిన మంత్రి సవితమ్మ గారు.అనంతరం విలేఖరులతో మాట్లాడుతు గత పాలకులు చేసిన తప్పులు వల్లే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు,రైతులు కష్టపడుతున్నారని,మా నాయకుడు,సియం చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ప్రజలందరు బాగుండాలనే లక్ష్యంతో కష్టపడుతున్నారని,సోమందేపల్లి చెరువు కింద ఉన్న దాదాపు 500 ఎకరాల పంట పొలాలకు నీరు వచ్చేలా కృషీ చేస్తామని,రైతు ఆనందంగ ఉంటే దేశం,రాష్ట్రం సుభిక్షంగ ఉంటుదన్నారు,రైతులు పొలాలను చూపిస్తు, సమస్యను మంత్రి సవితమ్మ కు దగ్గరుండి క్షుణ్ణంగ వివరించారు . కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బతుకు బండి....వలస బాట..

**హొళగుంద, అక్టోబర్ 28,పల్లె సాక్షి :** రాష్ట్రంలోనే అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం హొళగుంద నుంచి వలసలు కొనసాగుతున్నాయి.హొళగుంద మండలంలో కూలీలకు పనులు లేక ఎక్కడ పనులు



దొరికితే అక్కడికి వలస వెళ్లక తప్పడం లేదని కూలీలు అంటున్నారు.ఈ నేపథ్యంలో హొళగుంద దిడ్డి కాలనీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం కర్ణాటక రాష్ట్రం షాపూర్ కు వలస బాట పట్టారు. అక్కడ పత్తి కోత పనులు ఉండటంతో ఆటో ఎక్కి సుగ్గికి బయలుదేరారు.బడికి వెళ్లే పిల్లలను సైతం వెంటబెట్టుకుని వెళుతున్నారు. సంబంధిత అధికారులు కూలీలకు ఉపాధి పనులు కల్పించి, సమయానికి కూలి వేతనాలు చెల్లించి వలసలు నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైఎస్ షర్మిల రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**కడప బ్యూరో అక్టోబరు28 పల్లె సాక్షి :** ఏపిసిసి అధ్యక్షురాలు వై.యస్.షర్మిలా రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి అన్నారు. షర్మిలా రెడ్డి జగన్ వ్యక్తిగత ఆస్తులు విషయంలో మాట్లాడకూడదు అనుకున్నాను కానీ సోషల్ మీడియాలో షర్మిలమ్మను బాధ పెట్టడం చూసి తట్టుకోలేక మాట్లాడుతున్నానన్నారు. షర్మిలమ్మ ఏమి తప్పు చేసిందని ఆమె అడిగారు తండ్రి చనిపోయి అన్న జైలుకు పోతే వైయస్ఆర్ పార్టీని భుజాలపై ఎత్తుకొని 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తన కుమార్తెను, కుమారుడుని, కుటుంబాన్ని వదులుకొని పార్టీ శ్రేయస్సు కోసం, అన్న కోసం పాదయాత్ర చేయడం తప్పా? ఇప్పుడు షర్మిలమ్మను విమర్శిస్తున్న నాయకులంతా అప్పుడు ఏమైపోయారని ఆమె విమర్శించారు. వారి కుటుంబ ఆస్తి పంపకాల %మీూఖ% గురించి వీరికేమి తెలుసునని అలా మాట్లాడుతున్నారని, ఇంటి ఆడబిడ్డను ప్రేమించి గౌరవించే సాంప్రదాయం కలిగిన మన సంస్కృతిలో ఆడబిడ్డ ను కన్నీళ్లు పెట్టించడం కరెక్టా షర్మిలమ్మ ద్వారా వైయస్సార్ పార్టీని నిలబెట్టుకొని పార్టీలో ఏమాత్రం సముచిత స్థానం కల్పించకుండా బయటికి పంపడం కరెక్టా




సొంత చిన్నాన్న ను చంపిన హంతకులను చట్టానికి పట్టించలేదని సొంత అన్న అయినా నిస్పక్ష పక్షపాతంగా నిలదీయడం తప్పా? తన తండ్రి ఆశయమైన రాహుల్ గాంధీ ని ప్రధాని ప్రధానమంత్రి చేయడం కోసం ఆమె కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం తప్పా?తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కోరిక మేరకు వారు సంపాదించిన ఆస్తి నలుగురి మనవళ్లు, మనవరాళ్లకు రాయమనడం తప్పా ? ఆమె తప్పు ఏమి లేకుండా కోర్టుకు వేయడం ఒక అన్న, చెల్లికి చేయడం కరెక్టా అనవసరంగా వైఎస్ఆర్సిపి నాయకులు కొందరు తమ స్వలాభం కోసం అన్నా, చెల్లెల జీవితాలతో ఆడుకోకుండా సామరస్యంగా చేయాలి కానీ ఈ సమస్య సమసి పోవాలంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత వారి సతీమణి విజయలక్ష్మి ఆస్తికి అర్హులు కాబట్టి వారు ఈ సమయంలో గట్టి నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ఏది ఏమైనా తండ్రి ఆశయ సాధన కోసం. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రథసారథి అయిన షర్మిలమ్మ కి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# రాష్ట్ర అభివృద్ధిని కోరే ప్రతి వ్యక్తి...
# తెదేపా సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**హెబ్బటం గ్రామంలో జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు**

**హొళగుంద, అక్టోబర్ 28 పల్లె సాక్షి** రాష్ట్ర అభివృద్ధిని కోరే ప్రతి వ్యక్తి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని హెబ్బటం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సవారప్ప, మల్లికార్జున అన్నారు.ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు హెబ్బటం గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ సవరప్ప, బూత్ ఇంచార్జ్ మల్లికార్జున మాట్లాడుతూ టిడిపి పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, పార్టీలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడుకోవడం చంద్రబాబు నాయుడు బాధ్యతని అన్నారు.ఆలూరు నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కేవలం 100 రూపాయలు మాత్రమే చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందితే పార్టీ ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే 5 లక్షల రూపాయలు, సహజ మరణం పొందితే 10,000 మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు.పేద విద్యార్థులకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందించుటకు పార్టీ తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,నాగయ్య యూనిట్ ఇంచార్జ్ సవరప్ప, బూత్ ఇంచార్జ్ లు, మల్లికార్జున, గోపాల్, శేక్షవాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 2 న మండల సర్వసభ్య సమావేశం

**హొళగుంద, అక్టోబర్ 28, పల్లె సాక్షి** హొళగుంద మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నవంబర్ 2న మండల సర్వసభ సమావేశం నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీవో విజయలలిత తెలిపారు. ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరుకావాలని అన్నారు.

## దీపావళికి ముస్తాబ్ అవుతున్న గిరిజన తండాలు

**తుగ్గలి అక్టోబర్ 28 ( టుడే పల్లె సాక్షి)** మండలంలోని గిరిజన తండాలు దీపావళికి ముస్తాబవుతున్నాయి. గిరిజనులు ప్రత్యేకంగా దీపావళి కు పూజలు నిర్వహిస్తారు. అలాగే వివిధ ప్రాంతాలలో జీవనోపాధి కోసం వెళ్లిన గిరిజనులు తమ సొంత తండాలకి వచ్చి దీపావళి వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇప్పటికే తండాలో శానిటేషన్, వీధి దీపాలు గ్రామపంచాయతీ వారు వేశారు. సూర్య తండా నుండి ఉప్పర్ల పల్లె కు వెళ్లే రోడ్డుకు ఉండే కంపచెట్లు తొలగించే పనులను కూడా జెసిపి ద్వారా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ తమకు ఎంతో పవిత్రమైన దీపావళి పండగ అని ఆమె తెలిపారు. ఈ పండగకు తమ గిరిజనులు సొంత తండాలకు వచ్చి దీపావళి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపాల్ నాయక్, శంకర్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యను
## పరిష్కరించాలి- సిఐటియు



**ఎమ్మిగనూరు : అక్టోబర్ 28 పల్లె సాక్షి** మున్సిపల్ కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గో విందు రాముడు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుద్ధ కార్మికులను పెంపొందించి పట్టణ పరిశుద్ధాన్ని పరిరక్షించాలన్నారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు నాగరాజు మునీంద్ర కేశన్న సాల్మన్ రంగస్వామి లక్ష్మన్న నరసింహులు వెంకటేశులు రమణ ప్రేమ్ రాజ్ బాలు కిషోర్ రైతు సంఘం నాయకులు అబ్దుల్లా కాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన
## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరరు అక్టోబరు28 పల్లె సాక్షి** కడపజిల్లా బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లె గ్రామంలో ఇటీవల వీరజవాన్ రాజేష్ మృతి చెందిన వీషయం తెలీసిందే. ఆకు టుంబాన్నీ సోమవారం మైదు కూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండల పర్యటనలో బాగంగా వీరజవాన్ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ తరపున అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబానికి బరోసా కల్పించారు.

## దీపధూప నైవేద్య కిట్లు పంపిణీ

**ఎమ్మిగనూరు,అక్టోబర్,28,టుడే పల్లెసాక్షి** నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలోని అమ్మవార్ల దేవాలయాలకు దీపధూప నైవేద్య కిట్లును అహల్యబాయి హొల్కర్ సేవా సమితి సభ్యులు పంపిణీ చేశారు. పట్టణంలోని గీతామందిరంలో సమావేశమై ఆయా గ్రామాల ఆలయాల పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు కర్ణం రవికుమార్, పులికల్ ఎంపీటీసి బోయ నరసింహాలు పూజారులను ఉద్దేశించి మాట్లాడారు. రాణి అహల్యాబాయి హొల్కర్ కాశీ, రామేశ్వరం.. తదితర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను ఆమె పూర్వవైభవం తీసుకొచ్చిందని, తప్పకుండా ఆమె జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా మన ఇళ్లలోని పిల్లలకు హిందూ ధర్మం గురించి తెలియాలని, ప్రతి ఒక్కరూ కూడా హిందూ ధర్మం గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల రామన్న, ఇభరామపురం బోయ నాగేంద్రలు, వీరేష్ వాల్మీకి, అగోలీ శ్రీహారి, సూరి, ఆలయాల పూజారులు పాల్గొన్నారు.



## బస్టాండ్ పక్కన అక్రమ కట్టడాలను
## తొలగించాలి

**హొళగుంద, అక్టోబర్ 28,పల్లె సాక్షి :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో బస్టాండ్ పక్కన అక్రమ కట్టడాలను తొలగించాలని గజ్జహళ్లి గ్రామస్తులు హొళగుంద మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గజ్జహళ్లి గ్రామంలో బస్టాండ్ పక్కన ఒక వర్గం వారు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, బస్టాండు స్థలం చిన్నదిగా ఉండటం వల్ల ఈ విధమైన అక్రమ నిర్మాణం వల్ల గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గజ్జహళ్లి గ్రామ ప్రజలు అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే జారీ చేయబడిన జీవో ఎంఎస్ నెంబర్ 18 ఆర్ అండ్ బి 18/02/2013 ప్రకారం అన్ని పబ్లిక్ రోడ్డు పక్కన ఏ విధమైన నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి ఇవ్వరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. అయినా కూడా బస్టాండ్ పక్కన ఉన్న పబ్లిక్ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నోటిసులు ఇచ్చిన బేఖాతరు గా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.బస్టాండ్ చిన్నదిగా ఉండడం వలన ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని, దీనిపై దృష్టి చూపి వెంటనే నిర్మాణాలను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దస్తగిరి, గోపాల్, చిట్టి, శివలింగ,మల్లయ్య,రాము,శేఖర్,భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మఠం లో నిత్య పూజలకు విరామం

**ఏకాదశి ప్రయుక్తంగా నిత్య పూజలు బంద్...భక్తులకు నిజ రూప దర్శన భాగ్యం**

**మంత్రాలయం అక్టోబర్ 28 టుడే పల్లె సాక్షి:-** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సోమవారం నాడు ఏకాదశి ప్రయుక్తంగా బృందావన అర్చకులు నిత్య పూజలకు విరామం కల్పించారు.ఏకాదశి ని పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి కేవలం నిర్మాల్య విసర్జనం, తులసి అర్చన చేశారు. అనంతరం శ్రీ మఠం అర్చకులు మంగళ హారతులు చేపట్టారు.ఏకాదశి ప్రయుక్తంగా శ్రీ మఠం లో నిత్యం నిర్వహించే ఉచిత భోజన కార్యక్రమం, ప్రసాద వితరణ, సాయంత్రం నిర్వహించే రథోత్సవ కార్యక్రమాలను నిలిపి వేసినట్లు శ్రీ మఠం అధికారులు తెలిపారు.శ్రీ మఠం అర్చకులు,స్వాములు ఏకాదశి ప్రయుక్తంగా ఉపవాస దీక్షలు చేపట్టి,ప్రవచన మండపం లో భజన కార్యక్రమం చేపట్టారు. ఏకాదశి ఎంతో పవిత్రమైనది అని అర్చకులు తెలిపారు. మాసంలో రెండు సార్లు పదిహేను రోజులకు ఒకసారి ఏకాదశి వస్తుంది అని అర్చకులు తెలిపారు.




## ఆడవారితో అసభ్యంగా
## ప్రవర్తించినందుకు జైలు శిక్ష

**నెల రోజులు జైలు శిక్ష విధించిన నంద్యాల సెకండ్ క్లాస్ జడ్జి....**



**మహానంది అక్టోబర్ 28. పల్లెసాక్షి....** మహానంది మండలం ఎం సి ఫారం గ్రామానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తికి నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 30 రోజులు జైలు శిక్ష విధించారు. నిన్న ఆదివారం సుమారు తొమ్మిది గంటలకు సమయంలో మహానంది గాజులపల్లె రహదారిలో మద్యం సేవించి ఆడవారితో అసభ్యంగా ప్రవర్తించి అలాగే పక్కనే ఉన్న వ్యవసాయ కాలేజీలోని మహిళా హాస్టల్లో ప్రవేశించి అక్కడ కూడా ఆడవారితో అసభ్యంగా ప్రవర్తించాడని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి అతనిపై కేసు నమోదు చేసి నంద్యాల జడ్జి గారి ముందు ప్రవేశపెట్టగా అతనికి నెల రోజులు జైలు శిక్ష విధించారు

## నడిరోడ్డుపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు..

**అర్బన్ సీఐ రాజగోపాల్**

**బద్వేలు అక్టోబరు 28 పల్లె సాక్షి** బద్వేలు పట్టణంలో సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ రాజగోపాల్ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలో పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ నిర్వహించారు. నడిరోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడిన వాహన దారులకు జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ చట్టాలను ఉల్లంగించి రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడవద్దని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలు సంబంధించిన రికార్డులు ఎప్పుడు కప్పుడు సరిచేసుకుంటూ వాహనాలు నడపాలని అనంతరం వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.



## తుగ్గలి మారెళ్ళలో టిడిపి సభ్యత్వ
## నమోదు కార్యక్రమాలు

**తుగ్గలి అక్టోబర్ 28( టుడే పల్లె సాక్షి)** మండలంలోని తుగ్గలి మారెళ్ళ గ్రామాలలో సోమవారము టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. తుగ్గలి లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పిటిసి వరలక్ష్మి మారెళ్ళ గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు మాజీ ఎంపీటీసీ ఈడిగ వెంకట రాముడు లు టిడిపి సభ్యత్వ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే టిడిపి మూల స్తంభాలని, టిడిపి లో కార్యకర్తల కు తగిన గుర్తింపు ఉన్నదని, దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేని విధంగా టిడిపి లో కార్యకర్తల కు మంచి గుర్తింపు ఉందన్నారు. నూతన సభ్యత్వ విధానము లో రూ 100 లు సభ్యత్వం కు చెల్లించాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి టిడిపి కార్యకర్తకు రూ 5 లక్షలు బీమా సౌకర్యాన్ని టిడిపి పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ ఎన్నో కార్యక్రమాలను తీసుకొచ్చారన్నారు. అందువల్ల ప్రతి టిడిపి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో తుగ్గలి సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, టిడిపి నాయకులు నల్లగుండ్ల కూసినేని రవి, ముక్కెళ్ళ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## నేడే ముక్కెళ్ల లో టిడిపి సభ్యత్వం
## నమోదు కార్యక్రమం

**టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు**

**తుగ్గలి అక్టోబర్ 28 ( టుడే పల్లె సాక్షి)** మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో మంగళవారం టిడిపి సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రాంపల్లి తిరుపాల్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు కొట్టాల వెంకటరామ్ చౌదరి లు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వమును తీసుకునే కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది అన్నారు.సభ్యత్వం తీసుకున్న ప్రతి టిడిపి కార్యకర్తకు రూ 5 లక్షలు బీమా సౌకర్యాన్ని టిడిపి పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. కుటుంబ పెద్ద కు అనుకోకుండా ఏమైనా ఇబ్బంది కలిగితే వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యను అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ ఎన్నో కార్యక్రమాలను తీసుకొచ్చారన్నారు.



## ఓ పండుగల తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం-వెన్నా

**బెల్లంకొండ అక్టోబర్ 28,పల్లె సాక్షి,** తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అవ్వటంతో తెదేపా మండల సీనియర్ నాయకులు కోర్-కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో గ్రామ నాయకులతో కలిసి నమోదు కార్యక్రమంలో పాల్గొనడంతో గ్రామంలో నూతన ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా వెన్నా సీతారామిరెడ్డి మాట్లాడుతూ.. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2లక్షలు గా ఉన్న ప్రమాద భీమను రూ.5లక్షలకు పెంచటం జరిగిందన్నారు.రూ.1లక్ష కట్టిన వారికి పార్టీలో శాశ్వత సభ్యత్వం అందించటం జరుగుతుందన్నారు.సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంతక్రియలకు రూ.10వేలు అందించనున్నారు. మహిళలకు వరం ఉచిత గ్యాస్ పథకంలి ఉచిత గ్యాస్ పథకంతో రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు.తెదేపా ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో వైకాపా పాలనకు కూటమి పాలనకు చాలా తేడా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ టి.కిచ్చా రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169

పల్లె సాక్షి

కర్నూలు

నంద్యాల

# మండలంలో ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు

**నందవరం అక్టోబర్ 28 టుడే పల్లెసాక్షి :** ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన నందవరంలో లింగాయత్ కాలనీ నందు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జె నాగరాజు గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ జె పుష్పావతి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అంటే క్రమశిక్షణ గల పార్టీ అని, సభ్యత్వం ఉన్న నాయకులను కార్యకర్తలను కాపాడుకోవడం, నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన సియం చంద్రబాబు, ఎమ్మెల్యేబి విజయ నాగేశ్వర్ రెడ్డిలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 5 లక్షల, సహజ మరణం పొందితే రూ. 10, 000 మట్టి ఖర్చులకు, అలాగే పేద విద్యార్థులకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందించి, పార్టీ అన్ని విధాలుగా అండాగా ఉంటుందాన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం నాగన్న, రెహ్మాన్, గోవిందు, నాగప్ప, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని

# పునఃప్రారంభించాలి- ఎస్ఎఫ్ఐ

**ఎమ్మిగనూరు : అక్టోబర్ 28 పల్లె సాక్షి** విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునర్




ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మిగ నూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సోమప్ప సర్కిల్లో ధర్నా చేసి తర్వాత తాసిల్దార్ శేష షాణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం విద్యావిధానంలో 100 రోజులలోనే సమూలమైన మార్పులు తీసుకొస్తమంటూ యువగళం పాదయాత్రలో చెప్పి ఇప్పుడు కాలయాపన చేయటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న రూ.3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలి,డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలి, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి తల్లికి వందనం డబ్బులను వెంటనే జమ చేయాలని,సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు కేటాయించి, మెస్ ఛార్జీలు నేలను రూ.3000లకు పెంచి మౌలిక వసతులు కల్పించాలని,యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెం.77 రద్దు చేయాలని,ప్రభుత్వ ఐటిఐ పాలిటెక్నిక్, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు..లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాము, వినోద్, ప్రవీణ్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త

# నిరంతరం పోరాడాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

**ఎమ్మిగనూరు : అక్టోబర్ 28 పల్లె సాక్షి** ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు.




సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ 3వ పట్టణ మహాసభ తేరు బజార్ లోని శ్రీ పద్మశాలి కళ్యాణ మండపం నందు ఏ. సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వము ప్రజలపై అధిక ధరలు విద్యుత్ చార్జీల పెంపుతో భారాలు మోపుతున్నాయని అన్నారు. దేశంలో రాష్ట్రంలో జిల్లాలో ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో చేసిన తీర్మానాలను భవిష్యత్తులో అమలు చేయటానికి సిపిఎం పార్టీ కొత్తగా ఏర్పడిన పట్టణ కమిటీ కృషి చేయాలని నిర్ణయించింది. ఎమ్మిగనూరులో ప్రధానంగా అత్యధికంగా ఉన్న చేనేత కార్మికులకు టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పి స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల హామీలు లో పేర్కొన్న పాలకులు టెక్స్టైల్ పార్కు నిర్మాణం ఏర్పాటు ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఎమ్మిగనూరు పట్టణ జనాభా విస్తరణ వల్ల తాగునీటి సమస్య జటిలమవుతున్నది. కాబట్టే గతంలో ఏళ్ల కింద నిర్మించిన పాత పైప్లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని . అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కూడా నిర్మించాలి. పట్టణంలో వీధుల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా, ప్రమాదకరంగ ఉంది. తక్షణమే రోడ్ల నిర్మాణం సమస్యలు పరిష్కారం చేయాలి. కర్నూల్- కోడుమూరు రోడ్డు గుంతల మయమై రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డు నిర్మించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి నిధులు కేటాయించి, నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే దానికి అందుబాటులోకి తీసుకురావాలి. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ప్రతి జిన్నింగ్ ఫ్యాక్టరీల లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమానికి ఉపయోగపడే సమగ్ర చట్టాన్ని అమలు చేసి, కార్మికుల జీవితాలు మెరుగుపడే వేతనాలు నిర్ణయించాలి. గతంలో ఎమ్మిగనూరు పట్టణ మండలం రైతులు ఎల్ఎల్సీ నీటి ఆధారంగా పంటలు పండించేవారు. అయితే గత 15 సంవత్సరాల నుండి ఎల్ ఎల్ సిఆయకట్టు రైతులకు అయకట్టు చివర భూములకు నీరు అందించాలి. పట్టణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనుల చట్టాన్ని అమలు చేయాలి. యువతకు ఉపాధికి అవసరమైనటువంటి ప్రభుత్వ పరిశ్రమలను నిర్మించాలి. ఉపాధి కల్పనకు అవసరమైనటువంటి విద్యను అందించే ప్రభుత్వ టెక్నాలజికల్ యూనివర్సిటీ నిర్మాణము చేయాలి. ఈ తీర్మానాల అమలు కోసం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేసి, సమస్యలు పరిష్కారమయ్యే రీతిలో ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు రాధాకృష్ణ పాల్గొన్నారు. సిపిఎం మూడవ పట్టణ మహాసభ సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కలిపి నూతన కమిటీని ఎన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శిగా పి. గోవిందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ సభ్యులుగా సి. హనుమంతు, బి. రాముడు, యు. రమేష్, కృష్ణ, యు. లక్ష్మీనరసయ్య ఏ. సురేష్ మరో నలుగురు కమిటీ సభ్యుల తో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పోలీసుల అమరవీరుల

# సంస్మరణ దినోత్సవాలు..

రోగులకు పండ్లు పంపిణీ

డిఎస్పీ ఉపేంద్ర బాబు, సిఐ సుదర్శన్ రెడ్డి

**ఎమ్మిగనూరు,అక్టోబర్,28 టుడే పల్లెసాక్షి** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు డివిజన్ డిఎస్పి ఉపేంద్ర బాబు, పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డి



ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈససధర్భంగా డిఎస్పీ ఉపేంద్ర బాబు మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు. భారత్చైనా సరిహద్దుల్లో ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్య ఉన్న వేడి నిట్టిబుగ్గ (హాట్ స్ప్రింగ్) అమర జవాన్ల త్యాగాలకు ప్రతికగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులు స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఆనవాయితీ. ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 21 నుండి 31వ తేది వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విది నిర్వహణలో అసువులు బాసిన

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

ఎస్సై వెంకటేష్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**దొర్నిపాడు అక్టోబర్ 21 టుడే పల్లె సాక్షి** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం విధి నిర్వహణలో అసువులు బాపిన పోలీస్



అమరవీరులకుఘన నివాళులు అర్పిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారు చేసిన ప్రాణ త్యాగాలను కొనియాడారు సమాజ రక్షణకు, చట్టాలను కాపాడుటకు, పోలీసులు చేస్తున్న సేవలు అమోఘం. ఎండనక వాననక ,రాత్రి లేదు పగలు లేదు, వరదలు వచ్చినా పోలీసులే, అగ్ని ప్రమాదాలకు పోలీసులే, ఏ పండగలు వచ్చినా పోలీసులే, ఎటువంటి ఎన్నికలు వచ్చినా పోలీసు లే, ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగిన పోలీసులే, చివరకు కరోనా కష్టకాలంలోనూ పోలీసులే, ఇటీవల కాలంలో చెరువుల్లో, వాగుల్లో ప్రమాదవశాత్తు జారి పడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఎంతో మంది ప్రజలను కాపాడిన ఘనత పోలీసులది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక విధులు నిర్వహించే ప్రతి పోలీస్ అన్నకు పాదాభివందనంతెలుపుతూ. దొర్నిపాడు ఎస్సై వెంకటేష్ సిబ్బంది, పాల్గొన్నారు

## వాచ్మెన్ పోస్టు నుండి అటెండర్గ

# పదోన్నతిపై బదిలీ

**దొర్నిపాడు అక్టోబర్ 28 టుడే పల్లె సాక్షి** మండల కేంద్రమైన దొర్నిపాడురెవిన్యూ కార్యాలయం లో నైట్ వాచ్ మ్యాన్ గా పనిచేస్తున్న తలారి చిన్న నరసిం హుడుకు అటెండర్ గపదోన్నతి కల్పించి జిల్లా కలెక్టర్ కార్య లయంలో గల డి, యస్, ఒ కార్యాలయం కు బదిలీ అయినట్లు తాసిల్దార్ సుభద్ర తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పని చేశాడని ఆమె అన్నారుపదోన్నతి పై వెళ్తున్న చిన్న నరసింహుడునుడిప్యూటీ తహసీల్దార్ మాధవ, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ జూనియర్ అసిస్టెంట్ గోవింద్ ,వీఆర్వో లు సాంబశివవుడు, నారాయణ స్వామి ,మురళి, రేవనూరు, సావిత్రి లు అభినందించారు



## ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలను

# స్కూల్ కాంప్లెక్స్గా కొనసాగించాలి

ఇంగళదహాల్ సర్పంచ్ సుధాకర్

**హొళగుంద, అక్టోబర్ 28, పల్లె సాక్షి** హొళగుంద మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామ ఉన్నత పాఠశాల దాదాపు 1961 సంవత్సరం నుండి ఎంతో మందికి విద్యనందిస్తూ మంచి భవిష్యత్ ఇచ్చిందని, ఇప్పుడు స్కూల్ కాంప్లెక్స్ నుండి తీసివే యడం మంచిది కాదని గ్రామ సర్పంచ్ సుధాకర్ అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అన్ని మౌలిక వసతులతో, పాఠశాలకు 6.50 ఎకరాల స్థలం, ఆటస్థలం, బాయ్స్ హాస్టల్, 20 మంది బోధన సిబ్బంది,స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పక్కన గ్రామాలలోని 9 పాఠశాలలతో మంచి పేరుతో ఇంత చరిత్ర కలిగిన స్కూల్ కాంప్లెక్స్ ను తీసివేయాలనే ఆలోచన మంచిది కాదని అన్నారు. ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగించాలని డిమాండ్ చేశారు.



# చేనేత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఎమ్మిగనూరు : అక్టోబర్ 28 పల్లె సాక్షి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని చేనేత కార్మిక సంఘం నాయకులు భరణి కాలప్ప, సిఐటియు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు పి. గోవిందు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. చేనేత కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికులకు ముద్ర రుణాలను మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల అధికారులు ఆలయాపన చేస్తున్నారని ఆరోపించారు. చేనేత కార్మికులకు 11 రకాల వస్త్రాలను నేయడానికి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, అయితే ప్రస్తుతం పవర్ లూమ్స్ ద్వారా 11 రకాల వస్త్రాలను నేయడం ద్వారా చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి, రోడ్డున పడ్డారని ఆవేదన తెలిపారు. ఎమ్మిగనూరు చేనేత కార్మికులు నేసిన పట్టు వస్త్రాలకు ఎమ్మిగనూరులోనే ఎక్స్పోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మిగనూరు మండల తాసిల్దార్ శేష ఫణి కి, ఎమ్మిగనూరు మండల ఎండిఓ బంగారమ్మకు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజు, కామర్తి లక్ష్మన్న, వీరేష్ ఎమ్మిగనూరు, గుడికల్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# ఆటోలలో ప్రయాణాలు ప్రాణాలతో చెలగాటం

## ఒక నెలలోనే ఇద్దరు మృతి

**దొర్నిపాడు,అక్టోబర్ 28 టుడే పల్లె సాక్షి** ఆటోలలో ప్రయాణం అంటేనే ప్రాణాలతో చెలగాటంగా దినసరి కూలీలు ప్రయాణాలు సాగిస్తున్నారు రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేద కూలీలు సుదూర ప్రాంతాలు గ్రామాల నుండి కూలీ పనులకు వెళ్లాలంటే ఆటోలు ఎక్కాల్సిందే అయితే ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా అతివేగంగా వెళ్లడం వల్ల దొర్నిపాడు మండలంలోని గోవిందిన్నేసమీపాన అదే విధంగా దొర్నిపాడు గ్రామ సమీపంలోని ఎనిమిది గండ్ల మోరి వద్ద జరిగిన మోటారు బైకు ఆటో ఢీకొన్న సంఘటనలో ఒక నెలలోనే ఇద్దరు మృతి వాతపడ్డారు దొర్నిపాడు మండలంలో సుమారు రెండువేల ఎకరాల పైగానే రైతులు సాగుచేసిన సీడ్ పత్తి పొలాల్లో మొగ్గలు చేయడానికి మండలానికి వివిధ గ్రామాల నుండి సుమారు



500 ఆటోలకు పైగ కూలీలను ఆటోల పైన కింద కూర్చోబెట్టుకుని అతివేగంగా రావడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి కూలీలు 8 గంటలకు రావడం ఐదు గంటలకు పోవడం జరుగుతుంది. దీంతో ఆటోల వేగానికి ఎదురుగా వస్తున్న వాహనదారులు ఆటోలవెనుక భాగం వచ్చే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకునిప్రయాణాలు సాగిస్తున్నారు పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్న జరిమాణాలు విధించి నమితిమీరిన వేగం తగ్గించకుండా ఆటో డ్రైవర్లు ప్రవర్తిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆటో డ్రైవర్ల పై చర్యలు తీసుకొని అతివేగం అధిక లోడును తగ్గిస్తే ప్రమాదాలు నివారించవచ్చని గ్రామీణ ప్రజలు కోరుచున్నారు

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com